1St Year Happy Work Anniversary.

షణ్ముఖ వెలుగు

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

Good for Health | Best for Readers | THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 71 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 14 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 71 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Saturday 14 February 2026 PAGES : 8 PRICE : 3/-


# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది

**సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో 4.5 ఎకరాల సమస్య ఉందన్న నారాయణ**

**భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా అవకాశం ఉందన్న మంత్రి**

**అయినప్పటికీ రైతులకు మరో నెల సమయం ఇస్తున్నట్టు వెల్లడి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 13)



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి ▶మిగతా 2లో

# ఏపీకి భారీగా కేంద్ర నిధులు

**మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు ఆర్థిక సాయం**

**ఏపీకి అదనంగా రూ. 341.48 కోట్ల మంజూరు**


**మొత్తం ఆరు రాష్ట్రాలకు రూ. 1,912.99 కోట్ల నిధులకు కేంద్రం ఆమోదం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 13)

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఊరటనిస్తూ విపత్తు సహాయక నిధులను విడుదల చేసింది. గతేడాది అక్టోబర్‌లో సంభవించిన మొంథా తుపాను, దానివల్ల ఏర్పడిన ఆకస్మిక వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం అదనపు ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి అదనపు సహాయంగా రూ. 341.48 కోట్లు మంజూరు చేశారు. ఏపీతో పాటు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, జమ్మూకశ్మీర్ వంటి మొత్తం 6 రాష్ట్రాలకు కలిపి రూ. 1,912.99 కోట్ల నిధులను కేంద్రం ఆమోదించింది. గత ఏడాది సంభవించిన వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, భూపాతాలు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ నిధులు కేటాయించారు. మొంథా తుపాను వల్ల ఏపీలో సుమారు రూ. 6,300 కోట్లకు పైగా నష్టం ▶మిగతా 2లో



# పిల్లలకు నాసిరకం భోజనం... మంత్రి నారా లోకేశ్ ఫైర్...



- హెడ్మాస్టర్‌పై వేటు
- ఎన్టీఆర్ జిల్లా స్కూల్‌లో నాసిరకం భోజనంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- విచారణ జరిపి ఫుడ్ ఏజెన్సీ మార్పు, హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేసిన విద్యాశాఖ
- జరిగిన అసౌకర్యానికి విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పిన మంత్రి లోకేశ్
- లీప్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పర్యవేక్షణను బలోపేతం చేస్తామని హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 13)

ఎన్టీఆర్ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతలేని మధ్యాహ్న భోజనం అందించిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. సమాచారం అందిన వెంటనే చర్యలకు ఉపక్రమించిన ఆయన, ఈ ఘటనకు బాధ్యుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కలిగిన అసౌకర్యానికి మంత్రి వ్యక్తిగతంగా క్షమాపణలు తెలిపారు.మైలవరం మండలం దేవుని చెరువు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని ఫిర్యాదు ▶మిగతా 2లో

# నెక్స్ట్ జెన్ టెక్నాలజీతో అమరావతి బిట్స్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 13)



ఏపీ రాజధాని అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు."నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి" అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు.

# నల్లకాలువలో ఇచ్చిన మాట నుంచే పార్టీ పుట్టింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 13)

తండ్రి రాజశేఖరరెడ్డి మరణానంతరం నల్లకాలువలో జరిగిన సంస్మరణ సభలో తాను అభిమానులకు ఇచ్చిన మాటే వైకాపా స్థాపనకు కారణమైందని, తన కుటుంబ పరిస్థితులనూ మార్చిందని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇప్పుడు దేశ రాజకీయాల్లో వైకాపా మార్క్ ప్రబలంగా కనిపిస్తోందన్నారు. వైకాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో జగన్ ప్రసంగించారు. 'విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ వైకాపా పుట్టుక, ఎదుగుదల సాగింది. ఆ రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. కాంగ్రెస్, తెదేపా కలిసి కుట్రలు పన్నినా నేను భయపడలేదు. వైకాపా ఎప్పటికీ విలువలు, విశ్వసనీయతకు కట్టుబడి ఉంటుంది. నాతోపాటు నడిచే ప్రతి కుటుంబ సభ్యుడూ కాలర్ ఎగరేసి అదిగో అతనే మా నాయకుడు, అదిగో అదే మా పార్టీ వైకాపా అని గర్వంగా చెప్పుకొనేలా పార్టీ అడుగులు వేస్తుంది' అని వెల్లడించారు. జగన్ గురువారం బెంగళూరుకు వెళ్లారు. సోమవారం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన ఆయన.. మంగళవారం గుంటూరులో ఇఫ్తార్ విందులో పాల్గొనాల్సి ఉండగా అది రద్దయింది.

# అసోం నుంచి తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే అమృత్ భారత్ రైలు ప్రారంభం

**అసోంలోని కామాఖ్య పుణ్యక్షేత్రం-చర్లపల్లి మధ్య రైలు సేవలు**

**ఈశాన్య ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఛార్జీతో ప్రయాణం**

**ఏపీ, తెలంగాణలలోని పలు స్టేషన్‌లలో ఆగనున్న అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 13)

అసోం, రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ రైలును ప్రధాని అసోంలో ప్రారంభించారు. అసోంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్య, చర్లపల్లి మధ్య స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది. దీనితో ఈశాన్య ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ రైలు మార్గమధ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం పట్టణం, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఆగుతూ, అక్కడి నుంచి చర్లపల్లికి చేరుకుంటుంది.

# అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్.. ప్లాన్లను పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

**రూ.1,000 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో క్యాంపస్ నిర్మాణం**

**మొత్తం 7 వేల మంది విద్యార్థులకు ఏఐ, డేటా సైన్స్ కోర్సులు**

**దేశంలోనే ఇది తొలి ఏఐ క్యాంపస్ కానుందని తెలిపిన ప్రతినిధులు**

**క్యాంపస్ పనులను వేగవంతం చేయాలని మంత్రి లోకేష్ సూచన**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 13)




ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పిలాని 'ఏఐ ప్లస్ క్యాంపస్' నిర్మాణ ప్లాన్లను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పరిశీలించారు. ఉండవల్లిలోని నివాసంలో బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్.చెన్నవీర్, బీఎస్ సహాని మంత్రి నారా లోకేశ్ ను కలిసి క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను వివరించారు. నిర్మాణ ప్లాన్లను, డిజైన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా ఈ క్యాంపస్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో దీనిపై రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్‌గా ▶మిగతా 2లో

# మరో డీల్ దిశగా భారత్-అమెరికా యూఎస్ రాయబారి కీలక ప్రకటన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 13)



భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం బలోపేతం దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదరగా.. తాజాగా మరో ప్రకటన వెలువడింది. ఇరుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ ఒప్పందం కుదరనున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. ఇండియాటుడే కాంక్లేవ్ 2026లో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు."భారత్-అమెరికా ద్వైపాక్షిక సహకారానికి ముఖ్యమైన రంగాల్లో క్రిటికల్ మినరల్స్ కీలకమైనది. ఈ ఖనిజాల విశ్వసనీయ సరఫరా గొలుసులు ఆర్థిక వృద్ధికి, జాతీయభద్రతకు ఎంతో అవసరం. అధునాతన తయారీ, ఇంధన వ్యవస్థలు, సాంకేతికత అభివృద్ధి తదితర రంగాల్లో ఈ ఖనిజాల వినియోగం కోసం ఇరుదేశాల మధ్య అతిత్వరలోనే ఒప్పందం కుదరనుంది" ▶మిగతా 2లో

# అమెరికాకు మింగుడుపడని ఇరాన్ 'మొజాయిక్ కవచం'.. ఎవరీ వ్యూహకర్త జఫారీ?

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 13)

దాదాపు 23 ఏళ్ల కిందట ఇరాక్‌పై యుద్ధం చేసిన అమెరికా నేతృత్వంలోని కూటమి సేనలు.. నెల రోజుల్లోపే సద్దాం హుస్సేన్ సైన్యాన్ని మట్టికరిపించాయి. ఇప్పుడు ఇరాన్‌ను కూడా అలాగే గెలవొచ్చన్న ధీమాతో ఇజ్రాయెల్‌తో కలిసి రణరంగంలోకి అడుగుపెట్టింది అగ్రరాజ్యం. తొలిరోజే ఖమేనీని అంతమొందించడంతో.. ఇరాన్ పతనం ఖాయమని భావించింది. కానీ, నాటి ఇరాక్ ఓటమినే పాఠాలుగా మలచుకొన్న ఓ వ్యక్తి తమను అడ్డుకుంటాడని అమెరికా ఊహించలేకపోయింది. అతడే ఐఆర్‌జీసీ మాజీ కమాండ్ ఇన్ చీఫ్ మేజర్ జనరల్ మహమ్మద్ అలీ జఫారీ. అగ్రనేతలను కోల్పోయినా ఈ దాడుల్లో ఇరాన్ కుప్పకూలకుండా దాదాపు రెండు వారాలుగా పోరాడుతోందంటే.. ▶మిగతా 2లో



## మొదటి పేజీ తరువాయి

# పిల్లలకు నాసిరకం భోజనం...
# మంత్రి నారా లోకేశ్ ఫైర్...

అందడంతో విద్యాశాఖ వెంటనే రంగంలోకి దిగింది. మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ఈ విషయంపై విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా, భోజనం సరఫరా చేస్తున్న ఏజెన్సీని తక్షణమే తొలగించి, కొత్త ఏజెన్సీని నియమించారు. అదే సమయంలో, పర్యవేక్షణలో విఫలమైనందుకు పాఠశాల హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన సేవలు, సంరక్షణ అందించడమే మా లక్ష్యం. జరిగిన పొరపాటుకు పిల్లలకు, వారి తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను," అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరించేందుకు 'లీప్ (ఎల్ఈఏపీ)' యాప్‌ను మరింత బలోపేతం చేస్తామని, సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**మంత్రి సవితతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా**

మరోవైపు, అనకాపల్లి జిల్లా చీడికాడలోని బీసీ బాలికల వసతిగృహంలో ఆహార కొరత ఏర్పడిన ఘటనపై నారా లోకేశ్ స్పందించారు. హాస్టల్‌లో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని ఓ మహిళ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో తన దృష్టికి రావడంతో ఆయన చలించిపోయారు. ఈ ఘటన తనను ఎంతో బాధించిందని పేర్కొంటూ, వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అక్కడి విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థినులకు ఎదురైన అసౌకర్యానికి క్షమాపణలు చెబుతున్నానని, ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు ఆ మహిళకు ధన్యవాదాలు తెలిపారు.

# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది

సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మరో నెల రోజుల పాటు వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకుంటే, ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధి దృష్ట్యా రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టీల్ బ్రిడ్జి పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని... ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చాయని మంత్రి తెలిపారు. బకింగ్‌హామ్ కెనాల్ కంటే ముందుగా గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై మరో రెండు స్టీల్ బ్రిడ్జిలు రానున్నాయని... ఇవి కూడా పూర్తి అయితే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్లేనని చెప్పారు.

# ఏపీకి భారీగా కేంద్ర నిధులు

వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి, తక్షణ సాయం అందించాలని గతంలోనే కేంద్రాన్ని కోరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటికే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేసిన కేంద్రం, ఇప్పుడు అదనపు సాయం అందించడం ద్వారా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తోడ్పాటునందించింది.

# మరో డీల్ దిశగా భారత్-అమెరికా: యూఎస్ రాయబారి కీలక ప్రకటన

అని సెర్గియో గోర్ వెల్లడించారు.

ఈసందర్భంగా భారత్, అమెరికాల మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంఅంశాన్ని కూడా అగ్రరాజ్య రాయబారి ప్రస్తావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ వ్యక్తిగత స్నేహం వల్ల ఈ ట్రేడ్ డీల్ సాధ్యమైందని తెలిపారు. ఏప్రిల్‌లో దీనిపై సంతకాలు జరగొచ్చని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో భారత తయారీరంగాలకు 30 ట్రిలియన్ డాలర్ల మేర మార్కెట్ అవకాశాలు లభించనున్నట్లు తెలుస్తోంది.

# అమెరికాకు మింగుడుపడని ఇరాన్ 'మొజాయిక్ కవచం'.. ఎవరీ వ్యూహకర్త జఫారీ?

అందుకు కారణం జఫారీ సృష్టించిన రక్షణ కవచమే..! ఇంతకీ ఎవరాయన..? ఏంటా వ్యవస్థ..?

**జఫారీ 'మొజాయిక్' రక్షణ..**

ప్రస్తుత యుద్ధంలో ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాల్లో 'డీసెంట్రలైజ్డ్ మొజాయిక్ డిఫెన్స్' సిద్ధాంతం అత్యంత కీలకమైనది. అధినాయకత్వం తుడిచిపెట్టుకుపోయినా.. పట్టు వదలకుండా పోరాడటమే దీని ఉద్దేశం. అలీ జఫారీ ఈ సిద్ధాంత రూపకర్త. దీని ఆధారంగా ముందే రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనిచేయగలిగేలా పాక్షిక-స్వతంత్ర విభాగాలకు అధికారాన్ని అప్పగించారు. అందుకే.. ఫిబ్రవరి 28 నాటి దాడుల్లోనే సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ సహా ఐఆర్‌జీసీ కమాండర్ ఇన్ చీఫ్ మేజర్ జనరల్ మహమ్మద్ పాక్‌పోర్, రక్షణ మంత్రి అజీజ్ నజీర్‌జాదే, సాయుధ బలగాల చీఫ్ వంటి ముఖ్య నేతలను కోల్పోయినా.. ఇరాన్ 13 రోజులుగా నిర్విరామంగా ప్రతిఘటిస్తూనే ఉంది. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కూడా తమ వికేంద్రీకరణ వ్యూహాలపై పోస్ట్ చేశారు. "గత రెండు దశాబ్దాలుగా మా తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో అమెరికా పరాజయాలను మేం అధ్యయనం చేశాం. వాటి నుంచి పాఠాలు నేర్చుకున్నాం. మా రాజధానిపై బాంబులేసినంత మాత్రాన.. మా యుద్ధ సామర్థ్యాలను తగ్గించలేరు. ఈ యుద్ధం ఎప్పుడు, ఎక్కడ ముగించాలో.. డీసెంట్రలైజ్డ్ మొజాయిక్ డిఫెన్స్ మాకు నేర్పింది" అని అమెరికాను హెచ్చరించారు. ఈ మొజాయిక్ సిద్ధాంతం (ణవషెవత్‌తీఖుశ్రీఐంవస వీశీయిఱఅష ణవటవవఅషెవ)తో ఇరాన్ యుద్ధంలో విజయం సాధిస్తుందో, లేదో కానీ.. దాన్ని ఓడించడం అంత సులువు కాదనే భావన పశ్చిమదేశాలకు కలుగుతోందంటే అందులో అనుమానమేమీ లేదు..!

# అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్.. ప్లాన్లను పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

దీనిని తీర్చిదిద్దుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో దీనిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి కోర్సులతో పాటు వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్, పునరుత్పాదక ఇంధన విధానాలతో నిర్మాణం చేపడుతున్నామని, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంపస్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని వారికి సూచించారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కత్తి జ్యోతి బాబు నియామకం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 13)**

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా గురుజాల పట్టణానికి చెందిన కత్తి జ్యోతిబాబును నియమించినట్లు శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు తెలిపారు. మాచర్ల లోని సంఘ కార్యాలయం నందు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో జ్యోతి బాబును ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా జ్యోతి బాబు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చినందుకు అధ్యక్షులు గురజాల అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద కులాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. కత్తి జ్యోతిబాబు కు ఈ పదవి రావటంపై పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత సీనియర్ నాయకులు పరిమళ్ళ రాజారావు, బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు.

# కవయిత్రి మొల్లమాంబ జీవితం నేటి యువతకు ఆదర్శం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 13)**

కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత, విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి చీఫ్ విప్ జీవీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు. తెలుగు కవితా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత స్థానాన్ని పొందడంతోపాటు నాటి సమాజంలో నెలకొన్న లింగ, కుల వివక్షతను బద్దలు కొట్టిన చరిత్రలో మొల్లమాంబ చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి ఛైర్మన్ మక్కన మల్లికార్జునరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఆశీర్వదించిన మహాకవి శ్రీనాధుని వంశీయులు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 13)**

మండలంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను కవి సార్వభౌముడు, మహాకవి శ్రీనాధుడు వంశీయులు 13వ తరం వారు శ్రీశ్రీశ్రీ డాక్టర్ కావూరి శ్రీనివాసశర్మ సందర్శించి వారికి శ్రీనాధుని గొప్పతనం, తెలుగుభాషాకు ఆయన చేసిన కృషి, కావ్యాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యారలందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శంకరరెడ్డి, కవి, రచయిత గొట్టిముక్కుల నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ చరిత్రను రాబోయే తరాల వారికి అందించాలి

### డిఆర్ఓ జి గంగధర్ గౌడ్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 13)**

మహిళలు కూడా సాహిత్య రంగంలో గొప్ప స్థాయికి ఎదగగలరని కవయిత్రి మొల్ల మాంబ తన రచనల ద్వారా నిరూపించారని జిల్లా రెవెన్యూ అధికారి జిమ గంగధర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల మాంబ జయంత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు కవయిత్రి మొల్ల మాంబ చిత్ర పటానికి డిఆర్ఓ జి గంగధర్ గౌడ్ తో కలసి బి సి సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ మహిళలు కూడా సాహిత్య రంగంలో గొప్ప స్థాయికి ఎదగగలరని కవయిత్రి మొల్ల మాంబ తన రచనల ద్వారా నిరూపించారన్నారు. కవయిత్రి మొల్ల మాంబ చరిత్రను రాబోయే తరాల వారికి అందజేయుటకు



కోసం రాష్ట్ర ప్రభుత్వము కవయిత్రి మొల్ల మాంబ జయంతి నిర్వహించడం జరుగుతుందన్నారు. మొల్ల మాంబ కడప జిల్లా,గోపవరం మండలం లో జన్మించారని,మొల్ల తెలుగు సాహిత్యంలో ప్రముఖ మహిళా కవయిత్రిగా గుర్తింపు పొందారని తెలిపారు. తాను కడపలో డిఆర్ఓగా పని చేసిన సమయంలో మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. తెలుగు సాహిత్య చరిత్రలో ప్రముఖ స్థానం పొందిన కవయిత్రి మొల్ల తెలుగు భాషకు చేసిన సేవలు అమూల్యమైనవని సాహిత్యవేత్తలు పేర్కుంటున్నారని తెలిపారు. మొల్ల రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని. సులభమైన తెలుగు భాషలో రామాయణ కథను అందరికీ అర్థమయ్యే విధంగా మొల్ల మాంబ రచించడం ద్వారా ఆమె విశేష ఖ్యాతి పొందారు. సామాన్య ప్రజలు కూడా సులభంగా చదవగలిగే విధంగా ఆమె రచనలు ఉండటం ఆమె ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. తెలుగు భాష అభివృద్ధికి, సాహిత్య సంపదకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవిగా నిలిచాయి. ఈ సందర్భంగా సాహిత్య ప్రేమికులు మొల్లను స్మరించుకుంటూ ఆమె రచనలను మరింతగా అధ్యయనం చేయాలని, తెలుగు భాషా సాహిత్యాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సావేశంలో బిసి సంక్షేమ, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, బిసి శాలివాహన సంఘాల నాయకులు కవయిత్రి మొల్ల మాంబ జీవిత చరిత్ర గురించి ప్రసంగించారు. బాపట్ల జిల్లా కేంద్రంలో కవయిత్రి మొల్ల మాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిసి సంఘాల నాయకులు వినతిపత్రాన్ని డిఆర్ఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి శివ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, బిసి, శాలివాహన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కు అంతరాయం

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 13)**

త్రిపురాంతకం 33 కేవీ విద్యుత్ కేంద్రంలో మెయింటెనెన్స్ పనుల కారణంగా త్రిపురాంతకం, మేడపి, సోమేపల్లి, గణపవరం కేంద్రాల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈఈ సురేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# అన్నదాతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా మార్కెట్ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 13)**

అన్నదాతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని మార్కెట్ యార్డు డైరక్టర్ చిన్ని సుబ్బారావు అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకంలో భాగంగా శుక్రవారం 3వ విడత కింద రూ. 6,000లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీ ప్రకారం ప్రతి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తూ, అన్నదాత కుటుంబాల్లో ఉగాది వెలుగులు నింపుతున్నామని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు అన్నారు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో కలిపి మొత్తం రూ. 8,985.41 కోట్లను విడుదల చేసి రైతులకు అండగా నిలిచాం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో మా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందన్నారు.









ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

14.03.26 శనివారం


- రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం
- రైతులు ప్రకృతి వ్యవసాయ చేయాలి
- రైతులు పామాయిల్ తోటలు, ఉద్యాన పంటలు వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్
- అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ.20 వేలు
- గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో రైతులకు మంచి జరుగుతుంది
- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం
- ఎమ్మెల్యే నక్క ఆనందబాబు

## జిల్లాలో మూడవ విడతలో

# 1,60,441 మంది రైతులకు రూ.91.35 కోట్లు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 13)**

రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బట్టిప్రోలు మండలం రైతు సేవ కేంద్రం నందు జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రైతులకు మూడో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వ్యవసాయ చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు,రాష్ట్ర ప్రభుత్వము రూ.14 వేలు రైతుల బ్యాంక్ ఖాతాల కు జమచేస్తుందని తెలిపారు. స్వర్ణ సచివాలయంలో రైతులు బ్యాంక్ ఖాతాకు ఫోన్ నంబర్, ఆధార్ నెంబర్‌కు లింక్ చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు ఈ ప్రాంతంలో పామ్ ఆయిల్,ఉద్యాన పంటలు వేసుకోవాలని చూచించారు. రైతులు వరి పంట తర్వాత జొన్న వేస్తున్నారని దీనికి యూరియా ను ఎక్కువుగా వాడుతున్నారని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలని చూచించారు. స్వర్ణ బాపట్ల అనే వైబ్ సైట్ లో మహిళ రైతులు సంఘంలో మన జిల్లా లో మండలాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటల ను విజయగాధలు సమాచార శాఖ ద్వారా సోషియల్ మీడియా ద్వారా ప్రచురించడం జరుగుతుందన్నారు. రైతులకు అదనపు ఆదాయం వచ్చే విదంగా ప్రభుత్వం రైతులకు సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాబోయే కాలం లో మహా నగరం అమరావతికి ఈ ప్రాంతం రైతులు పండించిన పంటలు పంపడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందరూ సెల్ ఫోన్స్ వాడుతున్నారని అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులందరు లక్షాధి కారులు కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము వచ్చి 20 నెలలు అవుతుందని తెలిపారు. ఎన్నికల కు ముందు సూపర్ సిక్స్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు బ్యాంక్ ఖాతాలకు రూ.20 వేలు జమచేయడం జరిగిందని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే తున్నా రైతున్న సుఖంగా ఉండాలన్నదే, రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. (తరువాయి 4లో...)

## క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానం

ప్రతిష్ఠాత్మక ఏబీసీడీ అవార్డు సాధించిన ప్రకాశం పోలీసులు







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 13)**

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ఏబీసీడీ అవార్డ్, నగదు బహుమతిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడు నెలకు ఒకసారి ప్రకటించే "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్" అవార్డ్ అక్టోబర్ - డిసెంబర్ క్వార్టర్‌కు గాను మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన మర్డర్ కేసును చేధించి నందుకు గాను ప్రకాశం జిల్లా ప్రధమ స్థానంలో ఎంపికవగా శుక్రవారం డిజిపి ప్రధాన పోలీస్ కార్యాలయం మంగళగిరిలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి సమక్షంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుకి, ఎస్పీ పర్యవేక్షణలో అత్యుత్తమ విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఈ అవార్డు అందజేసారు. రాష్ట్ర సిఐడి డీజీపి రవిశంకర్ అయ్యన్నార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ గతంలో ఒంగోలు రూరల్ ఇన్స్పెక్టర్ యన్ శ్రీకాంత్ బాబు, మద్దిపాడు ఎస్ఐ జి వెంకటసూర్య, మద్దిపాడు హెడ్ కానిస్టేబుల్ వి హనుమంతరావు, ఆర్ కృపానంద కుమార్, కానిస్టేబుల్ కరీమ్, సంతనూతలపాడు హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ ఖాజా హుస్సేన్, కానిస్టేబుల్ యం జాన్ వెస్లీ, (తరువాయి 4లో...)

## రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 13)**

రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వ్యవసాయ అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం మద్దిపాడులో నిర్వహించిన 2025 - 26 సంవత్సర జిల్లాస్థాయి 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' మూడవ విడత నిధుల జమ కార్యక్రమంలో (తరువాయి 4లో...)

## నిర్మాణ రంగాల్లో పన్నులు పక్కాగా వసూలు చేయాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 13)**

నిర్మాణ రంగాల్లో పన్నులు పక్కాగా వసూలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. పన్ను వసూళ్ల కమిటీ, ఈ శ్రమ, కార్మిక సంక్షేమ బోర్డు జిల్లా స్థాయి కమిటీల సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. వారి కొరకు కార్మిక సంక్షేమ బోర్డు పనిచేస్తుందన్నారు. నిర్మాణ రంగాల్లో వసూలు చేసిన పన్ను మొత్తం సంక్షేమ బోర్డుకు చేరుతుందన్నారు. ఈ నేపథ్యంలో కచ్చితంగా పన్ను వసూలు జరగాలన్నారు. (తరువాయి 4లో...)

# వ్యవసాయరంగ అభివృద్ధి - రైతు సంక్షేమం లక్ష్యం



- రైతుల అభ్యున్నతిని విస్మరించిన వైసీపీ
- రెండు విడతల్లో రూ.6,309 కోట్లు జమా చేశాం
- ఎన్ఎస్పీ కాలువలు యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేశాం
- గతంలో రూ.100 కోట్లతో కాలువల అభివృద్ధి
- 55 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పునరుద్ధరణ చేపట్టాం
- 37,861 రైతు కుటుంబాలకు రూ.22.09 కోట్లు

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 13)**

దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం మొత్తం సంతోషంగా, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేవని అన్నారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగానికి ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని విడతల వారీగా అందిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ.6,309 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రస్తుతం మూడో విడత నిధులను పీఎం కిసాన్ పథకం నిధులతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రూ.6,000 జమ చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఆర్థిక బలం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద సంవత్సరానికి రూ.6,000 అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.14,000 కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000 రైతుల (తరువాయి 5లో...)

# జిల్లాలో మూడవ విడతలో 1,60,441 మంది రైతులకు రూ.91.35 కోట్లు











ఈ రాష్ట్రంలో వ్యవసాయం ముఖ్య మైనదని, ఇప్పుడే రాష్ట్రంలో పరిశ్రమల రంగం అభివృద్ధి చెందుతున్నదన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్యంన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటికే మూడు విడతల్లో రూ.14 వేల రూపాయలు అందజేయడం జరిగిందని, మిగిలిన రూ.6 వేలును మూడో విడుదల చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను రైతులు అందించడం జరుగుతుందన్నారు. రాయితీ పై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ గురించి పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నీటి సంఘాలు ఏర్పాటు చేసి నీటి కాల్వలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు భూ సారా పరీక్షలు చేయించుకొని ప్రకృతి వ్యవసాయం చేసుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని రైతులకు చూచించారు.వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాకు సంబంధించి 1,60,441 మందికి సంబంధించి రూ.91.35 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే తో కలసి జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు. రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను మరియు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బట్టిప్రోలు మండల కేంద్రం నందు మొక్క జొన్న, జొన్న పంటను పరిశీలించి అక్కడ ఉన్న రైతుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏ పంటలు వేస్తారు, వేసిన పంటలకు మద్దతు ధర వస్తుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జొన్నలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కనీసం జొన్నకు మద్దతు ధర రూ.24 వందల ప్రకటిస్తే రైతులకు గిట్టుబాటు గా ఉంటుందని రైతులు కలెక్టర్ కు చూచించారు. లంక గ్రామాలలో వరదల ప్రభావంతో భూ సమస్యలు వస్తున్నాయని వాటిని పరిశీలించి పరిష్కరం చేయాలని రైతులు కలెక్టర్‌కి చూచించారు. అన్న దాత సుఖీభవ, పియం కిసాన్ పథకం ద్వారా మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా మినుములు, పెసలు ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబుతో కలసి ప్రారంభించారు. జిల్లాలో 24 రైతు సేవ కేంద్రాల ద్వారా మినుములు, పెసలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మినుములు క్వింటాల్ మద్దతు ధర రూ.8700, పెసలు మద్దతు ధర రూ.8,768 రైతులకు ఇవ్వడం జరిగుతుందన్నారు. రైతులందరు ప్రభుత్వ ద్వారా రైతు సేవ కేంద్రాలలో అమ్ముకోవాలని రైతులకు చూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి గ్లోరియా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి యల్ ప్రభాకర్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, మార్క్‌ఫెడ్ డియం కరుణశ్రీ, పశుసంవర్ధశాఖ, జెడి వేణుగోపాల్, గ్రామ సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్, జడ్పీటిసి, మండల తహశీల్దార్, ఎంపిడిఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగాల్లో పన్నులు పక్కాగా వసూలు చేయాలి



జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్మాణ రంగంలో రూ.37.68 కోట్లు పన్నుల రూపంలో వసూలు జరగాలన్నారు. ఇప్పటివరకు రూ.11.36 కోట్లు వసూలు అయ్యాయన్నారు. నిర్మాణా రంగంలో కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని వసూలు పక్కాగా చేయాలన్నారు. నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు సూచించారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో రూ.10.16 కోట్లు పన్నులు వసూలు జరిగాయన్నారు. ఈ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డుకు వెళ్లిన నిధుల ద్వారా కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు వివరించారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఈ శ్రమ పోర్టల్ లో ఇప్పటివరకు 1,96,360 మంది కార్మికులు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. అర్హులైన వారందరికీ ఈ శ్రమ పోర్టల్ లో పేర్లు నమోదు చేయించాలన్నారు. అసంఘటితరంగా కార్మికులు, వీధి వ్యాపారాలు, రిక్షా కార్మికులు, తోపుడు బండ్ల వ్యాపారాలు, ఉపాధి హామీ కూలీలు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం ఉపాధి పొందుతున్న వారిని ఇందులో చేర్చాలన్నారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, డిపిఓ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎ పీడీ బి సింగయ్య, డ్వామా పిడి విజయలక్ష్మి, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానం

ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె కోటేశ్వరరావు ఈ అవార్డు, నగదు బహుమతిని అందుకున్నా రన్నారు. ఇలాంటి కేసులను సమర్థ వంతంగా పరిష్కరించినప్పుడే ప్రజల్లో పోలీసు శాఖపై గౌరవం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని, జిల్లా పోలీ సులు భవిష్యత్తులో కూడా మరిన్ని కేసులను సమిష్టిగా, సమర్థ వంతంగా ఛేదించాలని ఆయన పిలుపుని చ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యంత ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రకటించే ఏబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్) అవార్డు జిల్లాకు దక్క డం, అందునా రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డు అందు కోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా పోలీసు శాఖ సాధించిన ఈ ఘనత మరింత బాధ్యతతో ప్రజల భద్రత కోసం పనిచేయడానికి ప్రేరణగా నిలవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# వ్యవసాయరంగ అభివృద్ధి – రైతు సంక్షేమం లక్ష్యం

ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి త్వరలో పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకువచ్చి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు.

**కాలువల మరమ్మతులు....**

**లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ....**

ఎన్‌ఎస్‌పీ కాలువలను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి సాగునీటి సరఫరాను మెరుగుపరిచామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో రూ.100 కోట్లతో కాలువల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. అలాగే నిలిచిపోయిన 55 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించి, కొన్ని ప్రైవేట్ లిఫ్ట్‌లను కూడా నడిపిస్తూ రైతులకు నీటి అందుబాటును పెంచుతున్నామని తెలిపారు. సాగునీటి సంఘాల పాత్ర కూడా అమోఘంగా ఉందని పేర్కొన్నారు.

**రైతు పంటలకు మద్దతు....**

రైతులు పండించిన పంటలకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఈ ప్రక్రియకు నెలల తరబడి ఆలస్యం జరిగేదని విమర్శించారు. నల్ల బర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు రూ.275 కోట్ల విలువైన పంటను కొనుగోలు చేసినట్లు తెలిపారు. అలాగే శనగలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించామని, మొక్కజొన్న రైతులకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

**రైతులకు మరింత భరోసా....**


పంటలకు మద్దతు ధరలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, సాగునీటి సదుపాయాలు, వ్యవసాయ పరికరాలపై రాయితీలు వంటి చర్యలతో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయరంగ అభివృద్ధి, రైతు సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతులకు మరింత భరోసా కల్పిస్తున్నాయని రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.


**జగన్ హయాంలో రైతు మోసపోయాడు...**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్రంగా మోసపోయారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. రైతు సంక్షేమాన్ని మాటల్లో మాత్రమే చెప్పి, అమల్లో మాత్రం అనేక హామీలు నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పేరుతో పెద్దఎత్తున ప్రచారం చేసినప్పటికీ, అందులో ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ నిధులేనని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా తమ ప్రభుత్వమే ఇచ్చినట్టు ప్రచారం చేసి రైతులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ, అమల్లో మాత్రం రూ.7,500 మాత్రమే చెల్లించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేల నిధులను కూడా తమ పథకంలో భాగంగా చూపించి ప్రచారం చేశారని విమర్శించారు. దీంతో ఒక్కో రైతు ఏడాదికి రూ.6 వేల వరకు నష్టపోయి ఐదేళ్లలో సుమారు రూ.30 వేల వరకు నష్టపోయారని తెలిపారు. రైతు భరోసా పథకం 64.06 లక్షల మందికి వర్తింపజేస్తామని చెప్పినా, అమల్లో మాత్రం సుమారు 45 లక్షల మందికే పరిమితమైందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 15.36 లక్షల కౌలు రైతుల్లో కేవలం 41 వేల మందికే పథకం వర్తింపజేయడం ద్వారా కౌలు రైతులకు వైసీపీ తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు.

# అన్నదాతకు అండగా ఉంటాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 13)**

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కుంచేపల్లి గ్రామంలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ నగదు జమ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతను బట్టి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ని కష్టాలు ఉన్న ఎంత లోటు బడ్జెట్ ఉన్న రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తొమ్మిది లక్షల కోట్ల లోటు బడ్జెట్ సరిజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధిని మరిచి పాలన చేసిన వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం హేయమన్నారు. మార్కాపురం జిల్లా ఎందుకు అని వైసిపి నాయకులు మాట్లాడుతున్న మాటలను ఆయన ఖండించారు. జిల్లా అభివృద్ధి ఏమిటో ముందు ముందు తెలుస్తుందన్నారు. మార్కాపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న యువత ప్రతి గ్రామంలో పనిచేస్తున్న ప్రభుత్వానికి పని చేయకుండా మాటలు చెప్పే ప్రభుత్వాన్ని గురించి వివరించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు మనందరం అండగా నిలవాలన్నారు. ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ ముందుకు దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం పై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీఓ పెంచల ప్రభాకర్, వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, పొదిలి, మార్కాపురం ఎఎంసి ఛైర్మన్‌లు డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాలపాటి వెంకటరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి

### విద్యాలక్ష్మి పథకం పై అవగాహన సదస్సు








**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 13)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం గురించి శుక్రవారం అవగాహన కలిగించడం జరిగింది. ఈ పథకం ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకై కావలసినటువంటి ఆర్థిక భరోసాని ప్రభుత్వం వారు కల్పిస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి తెలియజేశారు. అదే విధంగా ఈ పథకం గురించి ఉలవపాడు గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు కళాశాల అధ్యాపకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు.

# రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ జయంతి బాబు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ గోపీచంద్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, స్థానిక ఏఎంసి చైర్ పర్సన్ రాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని రైతులకు ఈ ఏడాది మూడు విడతలలో కలిపి రూ.471.34 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈనాము భూ సమస్యలను పరిష్కరిస్తామని, విత్తనాలు, ఎరువులు, పంట ఉత్పత్తుల కొనుగోలు వంటి అన్ని విషయాలలో రైతులకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలో వంటగ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయంలో మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని వచ్చే వారం నుంచి ప్రారంభిస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సాగులో వినియోగించడంపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. భూ సమస్యలను మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇచ్చి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఈ పథకం కింద ఈ ఏడాది మూడు విడతల్లో కలిపి 27,036 మంది లబ్ధిదారులకు రూ.53.67 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈ మేరకు రైతులకు ఈ కార్యక్రమంలో బ్యాంకు చెక్కును అందించారు. అనంతరం సంతనూతలపాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎంపీడీవో జ్యోతి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.











# వ్యవసాయరంగ అభివృద్ధి - రైతు సంక్షేమం లక్ష్యం



ఖాతాల్లో జమ చేస్తోందని వివరించారు. ఈ సాయం మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.5,000, రెండో విడతగా రూ.5,000, మూడో విడతగా రూ.4,000 చొప్పున అందిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద మూడు విడతల్లో రూ.6,000 జమ చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు.

**పర్చూరులో రైతులకు భారీ సాయం....** పర్చూరు నియోజక వర్గంలో కూడా రైతులకు ఈ పథకాల ద్వారా గణనీయమైన సాయం అందిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం 37,861 మంది రైతు కుటుంబాలకు రూ.22 కోట్ల 9 లక్షలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. ఈ నిధులు రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయడానికి ఉపయోగపడతాయని చెప్పారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాయం రైతులకు ఎంతో తోడ్పాటు అందిస్తోందని అన్నారు.

**సాగు రంగానికి ప్రాధాన్యం....** వ్యవసాయానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులను సబ్సిడీ ధరలపై ఎలాంటి కొరత లేకుండా అందిస్తున్నామని చెప్పారు. కేంద్రంతో నిరంతరం సమన్వయం చేస్తూ ఎరువుల సరఫరా కొనసాగిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యంత్రాలను రాయితీలపై అందించి సాగులో సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

**సాగునీటి ప్రాజెక్టులకు వేగం....** గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి లోనైన ప్రాజెక్టులను పునరుద్ధరించి సాగునీటి సరఫరా మెరుగుపరి చేందుకు కూటమి ప్రభుత్వం వేల కోట్లు

# హైడ్రా కమిషనర్ ఆవుల రంగనాథ్‌ని కలిసిన శాసనాల



**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, మార్చి 13)**

హైదారాబాద్ నగర హైడ్రా కమిషనర్ ఆవుల రంగనాథ్‌ని తన నివాసంలో టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రంగనాథ్ 2006వ సంవత్సరంలో మార్కాపురం ఓఎస్‌డిగా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందిన విషయం తెలిసిందే.

# పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 13)
రాష్ట్రంలో పేదరికం నిర్మూలన లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర విజన్ -2047 పి4 నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు.



రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే ఆర్థిక ప్రగతికి బాటలు వేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తాము శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా 100 అత్యంత పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. సీఎం పిలుపుమేరకు రాష్ట్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్థిక బలవంతులు పేదల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతి గ్రామం నుండి ముందుకు వచ్చి పేదల కుటుంబాలను దత్తత తీసుకొని వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలని కోరారు.

వినుకొండ నుండి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ అమరావతి రాజధాని ప్రాంతాలకు నాలుగు లైన్ల జాతీయ రహదారి సౌకర్యం వస్తుందని తద్వారా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 ను ప్రవేశ పెట్టడం జరిగిందని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా డ్వామ పిడి, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘణంగా పాఠశాల వార్షికోత్సవం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 13) మండలంలోని మూలగానివారిపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈఓ అజయ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు సాంస్కృతిక కార్యక్రమలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాదించిన విద్యార్థులకు బహుమతులు అంజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోది బ్రహ్మానందరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కె మాధవి లత, కోట కృష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)
తొలి తెలుగు కవయిత్రి, రామాయణ మహా గ్రంథ తెలుగు అనువాది, స్త్రీల పట్ల సమాజంలో ఉన్న వివక్షను చేదించుకొని వెలుగు చూసిన నారీమణి కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రమణారెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దంలో స్త్రీలు, అణగారిన కులాల పట్ల సమాజంలో ఉన్న వివక్షను ఛేదించుకొని వెలుగు చూసిన నారీమణి మరియు తెలుగు మొదటి కవయిత్రి మొల్ల గారు తన కవితా కళతో అందరికి ఆదర్శంగా నిలిచిందని, ఆమె జీవించిన కాలంలో వర్ణ దురహంకారన్నీ ఎదుర్కొని తనని తాను నిరూపించుకున్న సాహసి అని, స్త్రీలు వంటింటికే పరిమితం అనే ఆ రోజుల్లో తన రచనలతో సామాజిక స్పృహ కొరకు పాటు పడిందని, ఎక్కడ స్త్రీలకు అన్యాయం జరిగినా అక్కడ వారి కోసం దైర్యంగా పోరాడిందని, మూడ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు పలురకాలుగా కృషి చేసిందని, ఆమె చివరి శ్వాస వరకు తన రచనలతో సమాజ అభ్యుదయం కొరకు పాటుపడిందని కొనియాడారు. తెలుగు సాహితీ సరస్వతికి మొల్ల అందించిన "మొల్ల రామాయణము" కంఠ ఆభరణం వంటిదని, కవితను పరిమితితో అల్లగల ప్రతిభాశాలైన ఆమె తన సరళ రమణీయమైన రచనా శైలి వలన సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువాదించిన ఆమె "మొల్ల రామాయణం" విద్యాలయాలలో పాఠ్యాంశం అయ్యిందని పేర్కొన్నారు.

# ఒంగోలు డిపోలో డ్రైవింగ్ శిక్షణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, మార్చి 13)
ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు డిపో నందు డ్రైవింగ్ కాలేజీలో ఆసక్తి గల నిరుద్యోగులకు డ్రైవింగ్‌లో శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారు అర్హులు. శిక్షణ కోర్సు ఫిజు రూ.20,000, జిఎస్టి రూ.3600 చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ పొంది డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారికి భవిష్యత్తులో ఏపీఎస్ఆర్టీసీలో జరుగు డ్రైవర్ రిక్రూమెంట్‌లందు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. మన కనిగిరి ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మరింత సమాచారం కొరకు 9959225695, 7382144789 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# మహిళలకు ఆదర్శం మొల్లమాంబ

## జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు











(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 13)
తొలి తెలుగు కవియిత్రి మొల్లమాంబ భావితరాల మహిళలకు ఆదర్శమని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మొల్లమాంబ జయంతి సందర్భంగా పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న మొల్లమాంబ విగ్రహానికి ఎమ్మెల్యే కందుల నారాయ ణరెడ్డితో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ప్రాధాన్యం లేని 16 శతాబ్దంలోనే తన ప్రతిభతో రామాయ ణాన్ని తెలుగులోకి అనువదించిస్ఫూర్తి గా నిలిచారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళలు మొల్లమాంబ స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆమె విజయ గాదల్ని మరింత స్ఫూర్తిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి ప్రభాకర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళికృష్ణ, ఏఎంసీ చైర్మన్ వెంకటరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

## ఆ మహనీయురాలి రచనలు సమాజానికి మార్గదర్శకం

## మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 13)
తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 586 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ మాట్లాడుతూ తన హయాంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. సభకు ముందు కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాధక్ హాస్పిటల్ వైద్యులకు ప్రజా సంఘాల సన్మానం



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 13)
పట్టణంలోని సాధక్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ హుస్సేనీ ఎండి, డాక్టర్ జరీనా బేగం ఎండీలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. రంజాన్ మాసం, ఉగాది పండుగ సందర్భంగా గత 20 రోజులుగా సాధక్ హాస్పిటల్‌లో కులమతాలకతీతంగా ఉచిత వైద్య సేవలు అందించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ లైబ్రేరియన్ ఓంకారం లక్ష్మీదేవి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సృజన స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు ప్రాణాలను కాపాడే దేవుళ్లతో సమానమని కొనియాడారు. ప్రొఫెసర్ రవికుమార్, కౌన్సిలర్ మహమ్మద్ హసన్, తెలుగుదేశం నాయకులు అలంఘిర్ భాష, ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్ఏ సత్తార్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో డాక్టర్ హుస్సేనీ ఫాతిమా మసీదులో దాదాపు రూ.1.5 లక్షల వ్యయంతో వారం రోజుల పాటు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ అల్లబకాష్, కెఎంఆర్ ట్రావెల్స్ ఎస్ఎం భాష, జగన్ ట్రావెల్స్ కె బి రసూల్, ఖాజాగౌస్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 13)
కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం, అందులో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ వేడుక జరుగుతుంది. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ సూచనతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రారంభోత్సవ ఆహ్వానం అందింది. కందుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆహ్వాన పత్రికను అందించగా కార్యక్రమానికి తప్పక హాజరవుతానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## 58 మంది లబ్ధిదారులకు రూ.36.5 లక్షల చెక్కులు అందజేత







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 13)**
వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 58 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు కాగా సంబంధిత చెక్కులను కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం అందజేశారు. వలేటివారిపాలెం మండలంలో 16 మందికి రూ.8 లక్షలు, ఉలవపాడు మండలంలో 5 మందికి రూ.5.48 లక్షలు, లింగసముద్రం మండలంలో 27 మందికి రూ.17.22 లక్షలు, గుడ్లూరు మండలంలో 10 మందికి రూ.5.76 లక్షలు మంజూరయ్యాయి. చెక్కులు అందుకున్న వారు ఆనందభాష్పాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమకు, ప్రభుత్వం బాసటగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ నిధులు మంజూరు చేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా కందుకూరు నియోజకవర్గంలో ఆర్థిక సహాయాలు అందిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకు 31సార్లు చెక్కుల పంపిణీ జరిగిందని, మొత్తం 1214 మంది లబ్ధిదారులకు 9.82 కోట్ల రూపాయలు అందించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న జగన్మోహన్‌రెడ్డికి, తమ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. నీటిపారుదల శాఖకు 100 రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని చేతగాని పరిపాలన చేశారని, రాష్ట్రానికి రాజధాని లేకుండా కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాకు, కందుకూరు నియోజకవర్గానికి కృష్ణా నీటిని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏడుపదుల వయసులో రోజుకి 20 గంటలు పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబుని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో 'నారీ లీడ్స్ స్వచ్ఛత' కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 13)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు (మార్చి 8 నుంచి 14 వరకు) సందర్భంగా బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో 'నారీ లీడ్స్ స్వచ్ఛత' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అహర్నిశలు కష్టపడుతున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ సన్మానించారు. స్వచ్ఛతలో ఉత్తమ సేవలు అందించిన కార్మికుల నిబద్ధతను గుర్తిస్తూ వారికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మహిళా పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వారి కృషి వల్లే బద్వేల్ పట్టణం పరిశుభ్రంగా, అందంగా మారుతోందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి రమణయ్య, అధికారులు, వార్డు శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలు, పారిశుద్ధ్య మిత్రులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 13)**
పులివెందుల ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి విజయవాడ ప్రయాణంలో భాగంగా బద్వేల్ మీదుగా వెళ్తూ బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్‌రెడ్డి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం అల్పాహారంతో సాదరంగా ఆతిథ్యం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై నాయకులతో చర్చించారు. నాయకుల మధ్య జరిగిన ఈ సౌహార్ద సమావేశం బద్వేల్ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి స్టేట్ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి, అట్లూరు టీడీపీ మండల అధ్యక్షుడు పాపుదీపు మల్లికార్జున్‌రెడ్డి, బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి మన్యం సుధాకర్‌రెడ్డి, గోపవరం మండలం సింగిల్ విండ్ అధ్యక్షులు రామానాయుడు, బద్వేల్ పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## వేసవిలో జాగ్రత్తలు తీసుకోండి ఆరోగ్యంగా ఉండండి



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 13)**
బద్వేల్ మండలం అనంతరాజుపురంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి ప్రజలకు ఆరోగ్య సూచనలు చేశారు. వేసవి కాలంలో ఎండలు రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి లార్వా పరిశీలన, జ్వరాలపై అవగాహన కల్పించారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నరసింహారెడ్డి సూచించారు. ఎండల సమయంలో తేలికపాటి ఆహారం తీసుకోవాలని, మజ్జిగ, టెంకాయ నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలని ఆయన తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా పైపులైన్లను తరచుగా పరిశీలిస్తున్నామని, ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, 104, 108 సేవలు మరియు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను వినియోగించుకోవాలని, అవసరం లేకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేయవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్‌రావు, సిహెచ్ఓ శిరీష, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి







**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 13)**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గిద్దలూరులోని మార్కెట్ యార్డ్‌లో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నాయని వివరించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేత చొరవతో మార్కాపురం జిల్లా సహకారం అయిందని, త్వరలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కార్యక్రమం రైతులకు ఊతమిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద గిద్దలూరు నియోజకవర్గంలో 21.70 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ కార్యక్రమాలను రైతుల సద్వినియోగం చేసుకుని రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఇన్చార్జి ఏడిఏ రాజేశ్వరి, ఏఎంసీ చైర్మన్ బాలయ్య, వైస్ చైర్మన్ ఓబుల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో పూడిక తీత పనులు

### పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో షేక్ నాగూర్ వలి



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 13)**
మండల కేంద్రమైన మరిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని రాజుపాలెం,గంగపాలెం, దుగ్గిరెడ్డిపాలెం ,పొట్టి రెడ్డిపాలెం, మండల హెడ్ క్వార్టర్ ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ,పడమటి బజారు తూర్పు బజారు పుర వీధులలో మురికి కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరంగా చేయిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి బి వి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఎంపీడీవో షేక్ నాగూర్ వల్లి ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా పనులు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఓకే విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై సీఐ మల్లికార్జున దాడి

### 10 మంది అరెస్ట్, రూ.56వేల నగదు స్వాధీనం

### చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే తాటతీస్తా సీఐ మల్లికార్జున



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 13)**
మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కంభం సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీసులు కాకర్ల డామ్ సమీపంలోని అడవిలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి చేపట్టారు. అర్ధవీడు ఎస్ఐ నాంచారయ్య, పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ రైడ్‌లో పేకాట ఆడుతున్న 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు. దాడి సమయంలో వారి వద్ద నుంచి రూ.56 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారి పై కేసు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యల కోసం కోర్టు ముందు హాజరు పరచనున్నట్లు అర్ధవీడు ఎస్ఐ నాంచారయ్య తెలిపారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా కంభం సీఐ మల్లికార్జున కఠినంగా వ్యవహరిస్తూ, పోలీసు సిబ్బందితో కలిసి పేకాట శిబిరాలను భగ్నం చేస్తూ ప్రజల్లో నమ్మకం పెంచుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడ జరిగినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# సామాజిక బాధ్యతతో పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### ఆంధ్ర కేసరి విసి డివిఆర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నందు వన్ డే మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ కొత్తపట్నం సముద్ర తీరము నందు (స్వచ్ఛత యాక్షన్ ప్లాన్) ప్రోగ్రామ్ లో పాల్గొని విద్యార్ధిని విద్యార్థులకు ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి వి ఆర్ మూర్తి సర్టిఫికెట్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రత పాటించే విధంగా ప్రజల ను చైతన్య పరచాలని. అదే విధంగా విపత్తులు ఏర్పడినపుడు తుఫాను, భూకంపాలు, అగ్నిప్రమాదాలు ఏర్పడినపుడు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ భాగస్వాములు అయ్యి ప్రజలను కూడా భాగస్వాములను చేసి కమ్యూనిటీ చైతన్యం చేసి సామాజిక అభివృద్ధికి భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మరొక ప్రత్యేక అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ సామాజిక సేవలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొని సర్టిఫికెట్స్ పొందటం అభినందనీయం అని పేర్కొన్నారు. మరొక ప్రత్యేక ఆహ్వానితులు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఎన్ నిర్మలా మణి మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, మదర్ థెరీసా, సావిత్రీబాయి పూలే, గౌతమ బుద్ధుడు లాంటి మహనీయుల యొక్క ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ సమాజానికీ స్ఫూర్తి కావాలని సాంఘీక సమానత్వానికి పాటుపడాలని సామాజిక చైతన్యం లో భాగస్వాములు అవ్వాలని, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలని, స్త్రీ సమాన హక్కుల కోసం పాటుపడాలని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ లకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను బహుకరించారు. ఆదిత్య కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి శ్రీనివాస్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ ఏం రెహమాన్, విద్యాసాగర్, ఎస్ ఇందు, టి ఇర్ఫాన్, జి గ్లోరి, అధ్యాపకులు ప్రభావతి, లక్ష్మీ ప్రసన్న పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోదీ, చంద్రబాబు రైతు బంధువులు

# అన్నదాతలను ఆదుకోవడంలో ఇద్దరూ ఇద్దరే

**అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**నియోజకవర్గంలో 31,853 మందికి రూ.18.33 కోట్లు విడుదల**

**కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు మెగా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 13)

వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా 8,985.41 కోట్లు ఇస్తుండగా, ఇందులో రాష్ట్ర వాటా 6,560 కోట్లు, కేంద్ర వాటా 2,425 కోట్లు ఇస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, ఎరువులు అందజేయడంతోపాటు అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తోందని ఎమ్మెల్యే నాగేశ్వరావు వివరించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం జిల్లాకు నీరు తీసుకురాబోయే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని, రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, ఐఎంసి సభ్యుడు బత్తిన సింహాద్రి, సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ ఏడి శేషారెడ్డి, హార్టికల్చర్ ఏడిఏ జ్యోతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.










## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)

యుద్ధం పేరుతో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించాలని స్థానిక ఎన్జీవో కాలనీలో శుక్రవారం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు సతమతమవుతుంటే మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్లు ప్రభుత్వం గ్యాస్ తరులు పెంచడం అన్యాయమని అన్నారు. యుద్ధం మొదలైనాక తగినన్ని గ్యాస్, ఆయిల్ నిలవలు దేశంలో ఉన్నాయని మనకి ఏమి ఇబ్బంది లేదని ప్రకటించిన ప్రభుత్వం నాలుగు రోజుల్లోనే మాట మార్చి గృహ వినియోగదారుల సిలిండర్ ధర రూ.60, వాణిజ్య వినియోగదారుల సిలిండర్‌ను రూ.115 లకు పెంచిందన్నారు. దీనిని ఆసరా తీసుకొని గ్యాస్ ఏజెన్సీలు విపరీతంగా ధరలు పెంచి వేల రూపాయలు ప్రజల నుంచి గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు హాస్టల్లు, పేయింగ్ గెస్ట్ సెంటర్లు, హోటల్లలో సిలిండర్లు దొరకక మూతబడుతున్నాయని, ధరల భారం లక్షలాది మంది ప్రజల మీది ప్రభావం చూపుతుందని అన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రజలకు ఇచ్చిన హామీ విస్మరించిందని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి ప్రజల మీద భారాలు మోపుతుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మాంగ్గమని అన్నారు. తక్షణమే ధరల తగ్గింపు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాల పై పెత్తనం కోసం అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధానికి భారత్ ప్రభుత్వం పరోక్షంగా మద్దతు పలకటం అమానుషమని అన్నారు. యుద్ధాలు మానవాళికి వినాశనాన్ని ఇస్తాయని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఆర్.సుజాత, యన్ రమణమ్మ,విజయ, బాలగురువమ్మ,రమాదేవి, సుబ్బులు,లక్ష్మి, తిరుపతమ్మ జయమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రూ.2.73 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)

నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నగరంలో అనేక రకాలుగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అన్ని పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని ఈనెల 17వ తేదీతో కౌన్సిల్ పూర్తవుతుందని ఆయన తెలిపారు ముందుగా 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెం ఎస్సి కాలని నందు 1.22 కోట్లతో నిర్మించిన సీసీ డ్రైన్ ప్రారంభోత్సవం చేపట్టడం జరిగినది. కొత్తమామిడిపాలెం నందు 77.50 లక్షలతో కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రైన్ కు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది. తదుపరి 15వ డివిజన్ అన్నవర్రప్పాడు 1వ లైన్ నుండి 4వ లైన్ వరకు 40 లక్షలతో కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రైన్ కు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది. రామ్ నగర్ 6వ లైన్ వద్ద నుండి 10వ లైన్ వరకు గ్రీన్ బెల్ట్ వెంబటి 33 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు కు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. సుమారుగా 2 కోట్ల 73 లక్షల యాభై వేలు రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ కోడూరు వెంకటేశ్వరావు, ఎంఈ ఏసయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, కార్పొరేటర్ లు చింతపల్లి గోపి, శాండిల్య, నగర పార్టీ అధ్యక్షులు బందారు మదన్, బొడ్డపాటి వెంకట్, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, షేక్ సిద్ధిక్, లక్కవరపు అరుణ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.







## పొదిలికి వచ్చిన వంగవీటి వారసురాలు వంగవీటి ఆశా కిరణ్







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 13)

జనసేన, కాపు నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు వెలుగొండ శ్రీ లక్ష్మీ అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాలకు శ్రీకృష్ణదేవరాయ కాపు అన్నదాన సత్రంలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్‌ని ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు వంగవీటి ఆశా కిరణ్ పొదిలిలో శ్రావణి వెంకటేశ్వర్లు నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని సందర్శించి అక్కడికి వచ్చిన వంగవీటి రంగా అభిమానులను శ్రావణి వెంకటేశ్వర్లు సమక్షంలో కలిశారు. అనంతరం అభిమానులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆమె శ్రావణి ఎస్టేట్స్‌లోని శ్రావణి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా ఉన్న లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి గుడిలో శ్రావణి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వంగవీటి ఆశ కిరణ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, సతీమణి విజయ గౌరి, వంగవీటి ఆశ కిరణ్ దంపతులకు ఆలయంలో గౌరవ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కిరణ్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో నిరంతరం కృషి చేస్తానన్నారు. ఇప్పుడే ఏ రాజకీయ పార్టీలో చేరతాను అనేది చెప్పలేనన్నారు. ఇంతమంది వంగవీటి రంగా అభిమానులను కలుసుకోవడానికి ఇక్కడికి తమను ఆహ్వానించిన జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ప్రయోగశాల ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)



ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రం, ఆక్వాకల్చర్ విభాగాల కోసం నూతన ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఈ ఆధునిక ప్రయోగశాల విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం, పరిశోధన కార్యకలాపాలు, నాణ్యమైన శాస్త్రీయ శిక్షణ అందించడానికి ఉపయోగపడుతుంది. ఈ కొత్త ప్రయోగశాలను 13 మార్చి 2026 న ఉదయం యూనివర్సిటీ కాలేజీ ప్రాంగణంలో ఉపకులపతి ప్రొఫెసర్ ప్రారంభించినారు. ఈ ప్రయోగశాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం సేసుకోవాలని దీని ఏర్పాటుకు సహకరించిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ , హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ దీ హరి బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోగిక శిక్షణను మెరుగుపరచడం, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం మరియు నైపుణ్యాధారిత విద్యను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ప్రయోగశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజీ లో నూతన ప్రయోగ శాల ఏర్పాటు చేయడం సంతోషకరమని విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే మరి కొన్ని ప్రయోగశాలలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అందుకు విశ్వ విద్యాలయ అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొననున్నారు.



# బాలికల ఆరోగ్య రక్షణకు ముందడుగు
# పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 13)**

మండలంలోని తిప్పాయపాలెంలో మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక టీకా కార్యక్రమం భాగంగా తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాలికల ఆరోగ్య రక్షణకు అత్యంత కీలకంగా భావిస్తున్న ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, బాలికల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున స్పందించారు. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రాణాంతకంగా మారే గర్భాశయ ముఖ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రోహిత్ నాయక్ మాట్లాడుతూ గర్భాశయ ముఖ క్యాన్సర్‌కు ప్రధాన కారణమయ్యే వైరస్ ప్రభావాన్ని తగ్గించడంలో హెచ్‌పీవీ టీకా అత్యంత ప్రభావవంతమైనదని వివరించారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ టీకా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ టీకా పంపిణీ కార్యక్రమాన్ని మూడు నెలల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని సూచించారు. చిన్న వయస్సులోనే ఈ టీకా తీసుకుంటే శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి వైరస్ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన తెలిపారు. తద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని వివరించారు. ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని,




తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భాశయ ముఖ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో కనిపించే ప్రధాన క్యాన్సర్లలో ఒకటిగా వైద్యులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి ప్రధానంగా వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. అయితే ముందుగానే టీకా తీసుకోవడం ద్వారా ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వైద్య వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే బాలికలు చిన్న వయస్సులోనే ఈ టీకా తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం బాలికల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరింపజేస్తోంది. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు తెలియజేస్తున్నారు. తల్లిదండ్రులకు టీకా ప్రాధాన్యతను వివరించి బాలికలను ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జయభారతి, హెచ్ వి రుత్ మేరీ, హెచ్ ఎస్ నారాయణ, ఎ ఎన్ ఎం సరోజిని, శివకుమారి, హరిత, విజయలక్ష్మి, ఎం ఎల్ హెచ్ వి నూర్జహాన్, శ్రావణి తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు కూడా బాలికలను గుర్తించి టీకా కార్యక్రమానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామ ప్రజల్లో క్యాన్సర్ నివారణపై అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గర్భాశయ ముఖ క్యాన్సర్ పూర్తిగా నివారించగల వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు చెబుతున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచిస్తున్నారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం చేపట్టిన ఈ టీకా కార్యక్రమానికి గ్రామ ప్రజలు కూడా సహకరించడంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. భవిష్యత్తులో మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ కేసులను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజలు అపోహలు నమ్మకుండా వైద్యుల సూచనల మేరకు తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరుతున్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**

ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రాబోయే ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హీట్ వేవ్‌లకు ముందస్తు సిద్ధతపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఆసుపత్రిలో వేసవి కాలంలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో హీట్ స్ట్రోక్ బాధితులకు తక్షణ వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లిలిక్యాజువాలిటీ విభాగంలో అవసరమైన అన్ని ఔషధాలు, ఐవీ ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే ఆసుపత్రి పరిధిలో కార్నర్లు మరియు తాగునీటి కియోస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదనంగా, ఆసుపత్రి అన్ని విభాగాల్లో ఏసీలు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని హీట్ వేవ్ సమయంలో వచ్చే రోగులకు తక్షణ సేవలు అందేలా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే అవుట్‌పేషెంట్లకు ఎండల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటర్ అద్దెయ్య, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఏడుకొండలరావు, డాక్టర్ తిరుపతిరెడ్డి, ఏఆర్ఎంవో డాక్టర్ సునీల్ గవాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ముదిరాజ్ మహాసభ లోగో, డైరీలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**

ఏపీ ముదిరాజ్ మహాసభ డైరీ,ప్రకాశం జిల్లా సంఘం లోగోలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఏపీ ముదిరాజ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు చంబల్లా అయ్యప్ప స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏపీ ముదిరాజ్ మహాసభ ప్రకాశం జిల్లా సంఘం లోగోలను ముద్రించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఏపీ ముదిరాజ్ మహాసభ నూతన డైరీ తీసుకురావడం మంచి సాంప్రదాయమన్నారు. కార్యక్రమంలో ఏపీ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కోర్నా నారాయణ, సీనియర్ నాయకులు పెల్లూరి చిన వెంకటేశ్వర్లు (క్లాసిక్ ),నాయకులు చంబల్లా కోటిలిం గం,గంటా శ్రీను, తాడి శ్రీను, పలనాటి చంద్ర, ఏలూరి పూర్ణ, తాడి రాములు, కొమ్ము శ్యామ్, క్లాసిక్ వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఏపీ ముదిరాజ్ మహాసభ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు
## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 13)**

కూటమి ప్రభుత్వంలో రైతన్నల క్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని కనిగిరి ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నుచ్చుపొదలో రైతన్న-మీ కోసం అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి నియోజగవర్గంలో 42,302 మంది రైతులకు రూ.24.30 కోట్ల అన్నదాత సుఖీభవ కింద రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. 3వ విడత గా ఈ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతిగా నిలుస్తున్నారన్నారు. వెలుగొండను పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. రైతన్నలకు సబ్సిడి పై యంత్ర పరికరాలతో పాటు విత్తనాలను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కనిగిరి ప్రాంతంలో చెరువుల ఆధునీకరణ కూడా జరుగుతుందన్నారు. మోపాదు రిజర్వాయర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఆయకట్టు భూమి అంతా సాగులోకి తేవడమే మా లక్ష్యమన్నారు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సకాలంలో సరైన సూచనలు ఇస్తూ పంట దిగుబడి పెరిగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన మెగా చెక్‌ను ఎమ్మెల్యే ఉగ్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్‌ఛార్జి ఆర్డీఓ పెంచల ప్రభాకర్, వ్యవసాయశాఖ ఏడిఏ జైలాబ్దిన్, ఏఓ లింకన్, ఏఎంసి వైస్ ఛైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, చెంచిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, బుడే సాహెబ్, సింగిల్ విండో అధ్యక్షులు హరిబాబు, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు కేజీబీవీ జూనియర్ కాలేజీలో చేరెందుకు దరఖాస్తు చేసుకోండి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 13)**



మండలంలోని కలుజువ్వలపాడులో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినులు చేరెందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్ మారుతీదేవి తెలిపారు. ఈసందర్భంగా ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఆరవ తరగతిలో 40 మంది బాలికలకు, ఏడవ తరగతిలో ఇద్దరికి మాత్రమే సీట్లు ఖాళీ ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఇంటర్మీడియట్లో ఇంగ్లీష్ మీడియంలో బైపీసీ గ్రూపులో చేరెందుకు సీట్లు ఉన్నాయని తెలిపారు. బడి బయటి పిల్లలు, నెవర్ ఎన్రోల్మెంట్ పిల్లలకు, పేద బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని అర్హత ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఏప్రిల్ ఒకటి అని అన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి







**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 13)**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బద్వేల్ పట్టణం ఫాతిమా మసీద్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. "ఈద్ ముబారక్"అంటూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లా చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు.

### టోపీ, కండువా ధరించి నమాజ్

### ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ

పవిత్ర కండువా ధరించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఉప్పొంగిన అభిమానం బద్వేల్ లో ఇఫ్తార్ విందుకు హాజరైన మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి ముస్లింలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నేతను చూసేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. సాయంత్రం 5 గంటలకే ఫాతిమా మసీద్ ఉండే బద్వేల్ సిద్దపట్టం రోడ్డు, వీధులు అభిమానులతో కిక్కిరిశాయి. ఫాతిమా మసీద్ పూర్తిగా నిండిపోవడంతో గేట్లు మూసివేయాల్సి వచ్చింది. జై సూర్య బాయ్ అంటూ బద్వేల్ ప్రజలు అభివాదం చేయగానే డీసీసీ బ్యాంక్ చైర్మన్ నియోజకవర్గానికి కాబోయే ఇన్చార్జ్ అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. జై సూర్యనారాయణరెడ్డి అంటూ ప్రజలు కేరింతలు కొట్టారు. ఊహించనంతగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్టేట్ ఉపాధ్యక్షులు అమీర్ బాబు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, స్టేట్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్), ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎస్ఎం భాష జయరాంరెడ్డి, మాజీ టిడిపి ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రాజు, కొంకుల రాంబాబు, రామకృష్ణ, ఆరవ శ్రీనివాసులురెడ్డి, పాలకొండు రాజశేఖరరెడ్డి,చిన్నపరెడ్డి, ఫాతిమా మసీద్ ముస్లిం పెద్దలు, ట్రావెల్స్ రసూల్, మౌలాలి, మాచుపల్లి కృష్ణారెడ్డితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులను వేధిస్తున్న నాగులుప్పలపాడు తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలి

## ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేయాలి
## డిఆర్ఓ ఓబులేసును కలిసి ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**

ఎస్సీ, ఎస్టీ హత్య, బలవన్మరణం కేసులలో సకాలంలో రిపోర్టులు పంపకుండా బాధితులను వేధిస్తున్న నాగులుప్పలపాడు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని అలాగే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలెక్టరేట్లో శుక్రవారం సాయంత్రం డిఆర్ఓ ఓబులేసుకు ఫిర్యాదు చేశారు. నాగులప్పలపాడు మండలం కేశినేని వారి పాలెం నకు చెందినమొల తోటి వెంకట్రావు అను ఎస్సీ కులస్తుడు 2023 వ సంవత్సరం ఆగస్టు నెల 3న ఒంగోలులో హత్యకు గురయ్యాడు. ఎస్సీ ఎస్టీ హత్య కేసులో బాధ్యత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వటానికి ఒంగోలు కలెక్టరేట్ వారు తహసీల్దార్‌కు రిపోర్టు పంపమని అడిగారు. కానీ బీసీ కులానికి చెందిన ప్రవీణ్ కుమార్ నాగులప్పలపాడు తాసిల్దారుగా ఉండి మొలతోటి వెంకట్రావు కుటుంబ సభ్యులను విచారించి వెంటనే రిపోర్టు పంపకుండా వారిని వేధించారు. బాధితులు మరలా పదేపదే కలెక్టరేట్ చుట్టూ తిరగగా కలెక్టరేట్ వారు 24వ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీన రిలీఫ్ రిపోర్ట్ పంపాలని నాగులప్పలపాడు తాసిల్దార్ ను ఆదేశించారు, కానీ కనికరించని నాగులపాడు తాసిల్దార్, విఆర్ఓ రిపోర్టు రాయలేదు, ఆర్ ఐ అందుబాటులో లేరు అంటూ బాధితులను వేధించారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైనప్పుడు బాధిత కుటుంబాన్ని కి ప్రభుత్వం ఆసరాగా నిలబడి వారి కుటుంబ సభ్యులకు రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ పెన్షన్ మంజూరు చేస్తుంది. తర్వాత మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి అనేకసార్లు నాగులప్పలపాడు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను కలసి రిపోర్టు పంపాలని కోరడం జరిగింది. ఉద్దేశపూర్వకంగా కొర్రీలతో కూడిన రిపోర్టు కలెక్టరేట్ కు పంపించారు. కలెక్టరేట్ వారు మరల సమగ్రమైన రిపోర్టు పంపాలని నాగులప్పలపాడు తాసిల్దార్ కు మరలా రాతపూర్వక ఆదేశాలు ఇచ్చారు. వాస్తవానికి ఎస్సీ ఎస్టీల హత్య జరిగితే జిల్లా కలెక్టర్ ఎస్పీలు బాధితు కుటుంబాన్ని సందర్శించాలి, నోడల్ ఆఫీసర్ ను నియమించాలి, రిపోర్టు త్వరగా తెప్పించి బాధిత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వాలి. మరలా సంవత్సరం కావస్తున్న తాసిల్దార్ రిపోర్టు పంపించకపోవడంతో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నేను జిల్లా కలెక్టర్కు నాగులప్పలపాడు తాసిల్దార్ ఎస్సీ వారికి రావలసిన రిలీఫ్ మీద క్రూరత్వం గా తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ ఎస్సి బాధితులు బాగుపడకూడదనే ఉద్దేశంతో రిపోర్టులు దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేసిన తర్వాత 25వ సంవత్సరం ఆగస్టు నెల 14వ తేదీన ఒంగోలు ఆర్టీవోకు రిపోర్ట్ పంపించారు. మొల తోటి వెంకటరావు హత్య కేసులో కలెక్టరేట్ కు రిపోర్టు పంపటానికి తాసిల్దార్ కు రెండు సంవత్సరాల సమయం పట్టింది అని అన్నారు. పోలీస్ వారు వెంటనే పోస్టుమార్టం రిపోర్టు తెప్పించారు



కానీ, మొల తోటి వెంకట్రావు భార్య కొడుకు కూతురు రిపోర్టు పంపించడానికి నాగులప్పలపాడు తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు రెండు సంవత్సరాలు టైం తీసుకున్నారన్నారు. సంవత్సరం క్రితం నాగులప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉప్పుగుండూరులో జనవరి15 తేదీ 25 వ సంవత్సరం లో కందుల ప్రవీణ్ అనే ఎస్సీ యువకుడ్ని ఇతర కులాలకు చెందిన యువతులు ప్రేమించి మోసం చేసి బెదిరించి ఆత్మహత్యకు ప్రేరేపించిన ఘటన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ప్రకారం నమోదయింది. ఈ కేసులో ఒంగోలు డిఎస్పి ప్రాథమిక విచారణ జరిపి పోర్టును కలెక్టరేట్ కు పంపారు. ఆకానీ కలెక్టరేట్ నుండి కందుల ప్రవీణ్ కుటుంబ సభ్యుల రిపోర్టు పంపాలని నాగులప్పలపాడు తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను కోరి ఉన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యా బలవన్మలను కేసుల్లో ఎస్సీ ఎస్టీ హత్య ఎష్ఘుశ్రీఖఅమరణం కేసులే కాకుండా సాధారణ ఎస్సీ ఎస్టీ కేసుల్లో కూడా రిలీఫ్ ఇవ్వటానికి ఆర్థిక పరిమితి ఎక్కడ లేదన్నారు. ఒంగోలులోనే పూర్వపు ప్రభుత్వ హోం మంత్రి తానేటి వనిత మరియు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబులపై అప్పటి దాడి చేసిన ఘటన క్రైమ్ నెంబర్ 140 బార్ 22 ఒంగోలు వన్ టౌన్ కేసులో పై ముగ్గురికి 1,50,000 చొప్పున ఒక్కొక్కరికి రిలీఫ్ మంజూరు చేశారన్నారు. కానీ కందుల ప్రవీణ్ అను ఎస్సీ యువకుడు ఎష్ఘు-శ్రీఖఅ మరణం చెందితే ఉప్పుగుండూరు వీఆర్వో పికా సుబ్బయ్య = × జ్యోతి అనువారు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు 17 ఎకరాల భూమి ఉందని ఇచ్చిన రిపోర్ట్ యధావిధిగా నాగులుప్పలపాడు తాసిల్దార్ కలెక్టరేట్ పంపారు అని అన్నారు. పోస్టుమార్టం రిపోర్టు ఆలస్యం అవుతుంది కానీ తాసిల్దార్ రిపోర్టు ఆలస్యం కాకూడదు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఇవ్వటానికి ఆర్థికపరమైన నిబంధన లేవని మంత్రులైన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులైన ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఇవ్వవలసినదేనని ఎస్సీ ఎస్టీ రిలీఫ్ చట్టం అమల్లో ఉన్న జీవోలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కానీ బీసీ కులానికి చెందిన నాగులొప్పులపాడు తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ అధికార దుర్వినియోగం చేస్తూ నిర్లక్ష్య వైఖరితో ఎస్సీ కేసుల రిలీఫ్ రిపోర్టును సక్రమంగా కలెక్టరేట్ కు పంపకుండా ఎస్సీ బాధితులను తన అధికార హోదాతో వేధిస్తూ అవమానిస్తూ క్రూరంగా అంటరానితనం పాటిస్తూ ఎస్సి బాధితులను తన అధికార హోదాతో మరల బాధితులుగా చేస్తూ సంవత్సరం దాటిన కందుల ప్రవీణ్ బలం మరణం కేసులో రిపోర్టు పంపలేదు అన్నారు. కావున కందుల ప్రవీణ్ కేసులో నాగులప్పలపాడు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, వీఆర్వో పేకాసుబ్బయ్య, ఆర్ ఐ జ్యోతి లపై వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేయించి సస్పెండ్ చేయాలని ప్రకాశం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు ఫిర్యాదు చేశారు. డిఆర్ఓని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, పత్రా బంగారం, హతుని తండ్రి కందుల దానియేలు, తదితరులు ఉన్నారు.

# నిరుపేదల హక్కు జకాత్ (విధి ధానం)

### కంభం చిన్న మసీదు ఆధ్వర్యంలో
### 200 మంది పేద ముస్లిం కుటుంబాలకు చేయూత





**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 13)**

పవిత్ర రమజాన్ మాసంలో సమాజంలో పేదరికం వలన ఎవ్వరు పండుగ సంతోషాన్ని కోల్పోరాదు అన్న మొహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రవక్త ప్రవచనాన్ని ఆదర్శంగా తీసుకొని గత 14 సంవత్సరాలుగా అంతరాయం లేకుండా కంభం చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత జకాత్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటారు. స్థానిక చిన్న మసీదు వారు దాదాపు రూ. 2,40,000 రూపాయల జకాత్ నిధుల తో 200 మంది పేదవారికి రమజాన్ పండుగ నేపథ్యంలో 19 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను తయారు చేసి పంచడం జరిగింది. నేల మీద ఉన్న వారిపై దయ చూపితే, ఆకాశంలోని వారు తమపై కరుణ చూపుతాడు అన్న దివ్య ఖురాన్ సూక్తిని అనుసరించి ప్రతి యేటా తాము నిర్వహించే ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేస్తుంది అని మసీదు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు అధ్యక్షుడు డిష్ మున్నా, మహబూబ్ బేగ్, హఫీజ్ హంజా, మౌలానా ఆదిల్, అత్తార్ షేక్ హుస్సేన్(దాదా), బాజీద్ బాషా, మహబూబ్ ఖాన్, షాకీర్, రఫీ మరి కొంత మంది ముస్లిం యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు, గ్యాస్ ఎజన్సీల్లో తనిఖీలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 13)**

ప్రకాశం జిల్లా జిల్లా ఉన్నతాధికారుల సూచనలు మేరకు కందుకూరు నియోజకవర్గ ఎన్ఫోర్స్మెంట్ డిటి విజయ్ భాస్కర్ పేదల వంట గ్యాస్ నల్ల బజారుకు అక్రమంగా తరలిస్తున్నారు అనే ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం స్థానిక డిటి ఆకుల రవిశంకర్‌తో కలసి భారత్ గ్యాస్ ఏజెన్సీ, గోడౌన్, స్థానికంగా వున్న హోటళ్ళు, డాబా, షామియానా షాపులు అనుమానం వచ్చిన బిర్యానీ పాయింట్స్, గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్అన్నింటిని అడుగడుగునా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విషయమై తనిఖీ జరిగిన ప్రాంతాల్లో సంబందించిన యాజమాన్యంకు వంట గ్యాస్ అక్రమ నిల్వ లాంటివి చేయడం చట్టరీత్య నేరం అని, ఇటువంటి తనిఖీలు ఈ ఒక్కరోజుతో ఆగదు అని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేద ప్రజలని ఇబ్బంది పెట్టే చర్యలకు పూనుకోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.






# మా బిల్లులు ఇప్పించండి సారూ...!

## సర్పంచ్‌లు ఎమ్మెల్యే ఉగ్రకు వేడుకోలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 13)**

గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే ఉగ్ర ను కోరారు. కనిగిరి మండల పరిషత్ సమావేశం శుక్రవారం ఎంపిపి డి ప్రకాశం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సర్పంచ్‌లు బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే ఉగ్ర దృష్టికి తీసుకెళ్ళారు. గత వైసీపీ పాలనలో పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని పూర్తి సమాచారం తన వద్ద ఉందని సభలో అన్నారు. అయితే సర్పంచ్‌లు ఎవరూ ఈ విషయం పై నోరు మెదపకపోవడం గమనార్హం. సర్పంచ్‌ల పదవీ కాలం ఏప్రిల్ 2న ముగియనుంది. ఆ లోపు చేసిన పనులకు బిల్లులు చేసుకోలేక పోతే ప్రత్యేక అధికారి అనుమతితో కార్యదర్శి నిధులు డ్రా చేయాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ఈ క్రమంలో సర్పంచ్‌లు బిల్లుల విషయమై ప్రత్యేక దృష్టి పెట్టారు.








# మోదీ, చంద్రబాబు రైతు బంధువులు

## అన్నదాతలను ఆదుకోవడంలో ఇద్దరూ ఇద్దరే

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల విడుదలలో ఏపి మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 13)

వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో రైతులను ఆదుకోవటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం పొన్నలూరులో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గానికి 21.10 కోట్ల రూపాయలు, పొన్నలూరు మండలానికి 4.36 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని తెలిపారు. గతంలో పట్టిసీమ ధార కృష్ణ డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారిని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని సత్య విజ్ఞప్తి చేశారు. సంగమేశ్వరం ప్రాజెక్టుకు ప్రభుత్వం 164 కోట్లు ప్రతిపాదించబడిందని ఈ ప్రాజెక్టు పూర్తయితే దాదాపు పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సత్యా తెలిపారు. రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు ఎరువులు ట్రాక్టర్లు అందజేయడంతో పాటు అనేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, పల్లపోతు రమేష్ బాబు, గుమ్మళ్ల వెంకట్రావు, అనుమోలు సుధాకర్, తానికొండ మహేంద్ర, పిఎసిఎస్ చైర్మన్లు మన్యం రమణయ్య, మాల్యాద్రి, కొండలరావు,



తానికొండ మహేంద్ర, గట్టి బోయిన మల్లికార్జునరావు, దాసరి కృష్ణారావు, ఎంపీటీసీ గంధం స్వప్న, వ్యవసాయ అధికారి వి రాము, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 13)



గ్యాస్ ఏజెన్సీలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానిక కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుల సూచనల మేరకు డెలివరీ ఇన్‌ఛార్జి మునీర్ శుక్రవారం స్థానిక తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను అనుసరించి గ్యాస్ సిలిండర్ వినియోగదారులు ఒక్కసారిగా బుకింగ్స్ చేయడంవలన ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీల బుకింగ్, డెలివరీ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయన్నారు. కస్టమర్స్‌కి బుకింగ్ అవ్వడం లేదు. కంపెనీ ఓటీపీ డెలివరీ తప్పనిసరి చేసినందున ప్రస్తుతం మా వద్ద తగిన స్టాక్ అందుబాటులో ఉన్నప్పటికీ ఓటీపీ లేకుండా డెలివరీ చేయలేని స్థితిలో ఉన్నామన్నారు. ఏజెన్సీ వద్ద జనాల ఫ్లోటింగ్ నివారించడం ఇబ్బందికరంగా ఉంది. ఈ క్రమంలో తమ వైపు నుండి ప్రభుత్వానికి, ఆయిల్ కంపెనీకి కూడా తాము ఎదుర్కొంటున్న సమస్య గురించి ముందస్తుగా విన్నవించడం జరిగిందన్నారు. ఆన్లైన్ బుకింగ్ సాంకేతిక సమస్య పరిష్కారం అయ్యేవరకు, డైవర్షన్ నివారించేందుకు, ప్రభుత్వం, ఆయిల్ కంపెనీ, వినియోగదారులను సమన్వయపరచుటకు తమ కార్యాలయం నుండి కానీ సివిల్ సప్లైస్ కార్యాలయం నుంచి కానీ తక్షణమే ఒక స్పెషల్ ఆఫీసర్‌ను తమ ఏజెన్సీకి కేటాయించాలని కోరుతున్నామన్నారు. తద్వారా వారి పర్యవేక్షణలో నిర్వహణ చేయగలవారమని తెలిపారు. స్పందించిన తహసీల్దార్ ఉన్నతాధికారులతో సంప్రదించి స్పెషల్ ఆఫీసర్‌ను కేటాయించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు.



# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 13)

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 586 వ జయంతి వేడుకలు కనిగిరి పట్టణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కుల వివక్ష రాజ్యమేలుతున్న నాటి రోజుల్లో తన కవితల ద్వారా సమాజాన్ని మెప్పించిన గొప్ప మేధావి కవయిత్రి మొల్లమాంబ అని ఆ మహనీయురాలి సేవలను కొనియాడారు. మొల్ల రామాయణం సమాజానికి మార్గదర్శకమని అన్నారు. మొల్లమాంబ కవితలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని కోరారు. ముందుగా మొల్లమాంబ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గపూర్, శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొ్రపాటి ఓబులేసు,వైసిపి నాయకులు కలికాయి ఆదినారాయణ, పీవీ శేషయ్య, గొట్టం అంజి కుమార్, తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శాలివాహన సంఘం అధ్యక్షులు కొ్రపాటి ఓబులేసు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి రామయ్య,చేర్లదిన్నె మాధవ, పిడతల తిరుపతయ్య, సర్పంచి దమ్ము వెంకటయ్య, చింతలపూడి వెంకటసుబ్బయ్య, వేల్పుల రాజశేఖర్,కటికల ఆగస్టీన్,ఎలవర్తి చిరంజీవులు, అబ్బూరి సంధ్య, పాల్లూరి ఎర్రయ్య, మాలపాటి సంజీవయ్య, రాచపూడి స్వర్ణ బాబు, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతిని అధికారికంగా ప్రకటించడం ముదావహం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)

తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల 584 జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ముదావహం. ఈ సందర్భంగా నరసం ఆధ్వర్యంలో ప్రకాశంజిల్లా అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ మొల్ల చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. తదనంతరం నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ సరళంగా, సంక్షిప్తంగా రామాయణాన్ని రాసిన మొల్ల నేటి రచయిత్రులకి ఆదర్శం అని తెలియజేసారు.తేళ్ళ అరుణ మాట్లాడుతూ మొల్ల జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం సంతోషంగా ఉంది అంటూ ఒక్క జిల్లా కైనా స్త్రీ పేరును పెట్టాలని ఈ సందర్భంగా ప్రతిపాదించారు. ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి మాట్లాడుతూ పురుషాధిక్యముఅధికంగా ఉంటూ, స్త్రీ విద్యకు నోచుకోని 16వ శతాబ్దపు కాలంలోనే పండితులకు, పామరులకు అర్థమయ్యే రీతిలో మొల్ల రామాయణాన్ని రచించి మెప్పించడం స్త్రీ జాతికి గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ, నరసం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్య కుమారి, కవయిత్రులు బండారు సునీత, బండి కట్ల శారద, సిహెచ్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మొల్ల వేషధారణలో ఒక చిన్నారిని సత్కరించారు.




# బాపట్లను బాల కార్మిక రహిత జిల్లాగా చేయాలి

## డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 13)

బాపట్లను బాల కార్మిక రహిత జిల్లాగా చేయాలని డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ తెలిపారు. బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బాల కార్మికులను నిర్మూలించడానికి ప్రభుత్వం నియమించిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు బాధ్యతతో పనిచేయాలని డిఆర్ఓ చెప్పారు.

జిల్లాలో బాల కార్మికులు లేకుండా చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు, ఇటుక బట్టీలు, హోటల్స్, దాబాల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలోనూ దుకాణాలు, వాణిజ్య సముదాయాలలో మున్సిపల్ కమిషనర్లు తనిఖీలు చేపట్టాలన్నారు. గడిచిన రెండు నెలల్లో రెండు కేసులు నమోదు కావడంతో బాలలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అధికారులు సమర్థంగా పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని వివరించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, డిపిఓ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎ పీడీ బి సింగయ్య, డ్వామా పిడి విజయలక్ష్మి, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యరంగం పై మొల్లమాంబ తనదైన ముద్ర

## జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)

సాహిత్యరంగంపై మొల్లమాంబ తనదైన ముద్ర వేశారని జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు కొనియాడారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి ఉత్సవం శుక్రవారం ప్రకాశం భవనంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారికంగా నిర్వహించిన ఈ ఉత్సవములో జిల్లా బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, పలువురు కవయిత్రులు, శాలివాహన సంఘం ప్రతినిధులు పాల్గొని మొల్లమాంబ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సాహిత్య రంగంలో మొల్లమాంబ సేవలను కొనియాడారు. ఒంగోలులో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం తరపున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. శాలివాహన సంఘము ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో ప్రత్యేక చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అందుబాటులోకి తీసుకురావటం మొల్లమాంబ ప్రతిభకు నిదర్శనం అన్నారు. బిసి సామాజిక వర్గాలకు ఆదరణ పథకం ద్వారా సబ్సిడీతో రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్మల జ్యోతి మాట్లాడుతూ మొల్లమాంబ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి, గాయని చల్లా నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులైన ఐలాపురం వెంకయ్య, ' విక్కీ ' నాగేశ్వరరావు మృతికి సంతాపంగా ఈ కార్యక్రమంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.





# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 13)

మండలంలో 33 కెవి పొన్నలూరు ఫీడర్ యందు నూతనంగా 33 కె.వి ఏబీ స్విచ్లు బిగించు కారణంగా మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ ఎఈ వీరాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి దాతల సహాయం





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 13)**

మండలంలోని ముటుకుల గ్రామంలో ఉన్న ముటుకు 3 అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామ దాతలు ముందుకు వచ్చి అవసరమైన సామగ్రిని అందజేశారు. గ్రామానికి చెందిన గుంజి కిష్టయ, గోవిందమ్మ దంపతులు చిన్నారుల ఉపయోగార్థం ఒక బీరువాను బహుమతిగా ఇచ్చారు. అలాగే బండారు కిష్టయ్య, లక్ష్మమ్మ దంపతులు పిల్లలు చదువుకునే పుస్తకాలను సక్రమంగా ఉంచుకునేందుకు ఒక బుక్ ర్యాక్‌ను విరాళంగా అందజేశారు. దాతలు అందించిన బీరువా, బుక్ ర్యాక్‌లతో అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల పుస్తకాలు, ఆటబొమ్మలు మరియు ఇతర విద్యా సామగ్రిని భద్రపరచుకునే సౌకర్యం కలిగిందని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఇప్పటివరకు సరైన నిల్వ సౌకర్యం లేక కొంత ఇబ్బంది ఎదురయ్యేదని, దాతల సహకారంతో ఆ సమస్య కొంతవరకు పరిష్కారమైందన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త పోట్ల మల్లేశ్వరి దేవి మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారుల అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని ఇతర దాతలు కూడా ముందుకు వచ్చి అంగన్‌వాడీ కేంద్రాలకు అవసంమైన వస్తువులు అందించాలని ఆమె కోరారు.గ్రామ దాతలు చూపుతున్న సేవాభావం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అన్నదాత సుఖీభవా- పియం కిసాన్ 2025 -2026 మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు మండలం యరజర్ల గ్రామం నందు ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, ఉడా చైర్మన్ రియాజ్, కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చిన మాట ప్రకారం మన ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందన్నారు. రైతు కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కో రైతు ఖాతాకు రూ. 6,000 జమ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే గత రెండు విడతల్లో రూ.6,309 కోట్లు అన్నదాతల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. 3వ విడత కింద రూ.2,675.97 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. మన ఒంగోలు నియోజకవర్గంలో 9,260 మంది రైతులకు ఒక్కో రైతు ఖాతాలో రూ.6 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కనిగిరి మోడల్ స్కూల్‌లో

# పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, మార్చి 13)**




కనిగిరి ఏపీ ఆదర్శ పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల కొరకు సరస్వతీ పూజ అనంతరం ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి పరీక్షకు అవసరమైన అట్టలను బహుకరించగా పాఠశాల నందు చదివిన గుర్తుగా నవీన వాసంతి వారి తండ్రి ఆంధ్ర శ్రీను పెన్నులను విద్యార్థులకు అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు గయాజ్‌చే చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన మోటివేషన్ స్పీచ్ విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసీ పద్మావతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను చక్కగా వినియోగించుకొని ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లితండ్రులు, కమిటీ చైర్మన్ పందిటి మోహన్ ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభం నుండి మండల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నిలుస్తున్నదని ఈ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు తల్లితండ్రుల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ కృష్ణారెడ్డిని 2000 లీటర్ల విద్యార్థులు తాగేందుకు వీలుగా స్టీల్ వాటర్ ట్యాంకును అడగగా వారు అందజేస్తామని తెలిపారు. అడగగానే ఫ్యాడ్స్, పెన్నులు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటుగా వివిధ నృత్యాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## కిట్స్‌లో ఘనంగా నిర్వహించిన

# 5 రోజుల 'జనరేటివ్ ఏఐ ప్రాంప్ట్ ఇంజనీరింగ్' వర్క్‌షాప్

### – భవిష్యత్ సాంకేతికతపై పట్టు – నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులకు శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 13)**



స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఏపీఎస్ఎస్‌బీసీ ఎస్ లైన్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో 5 రోజుల పాటు నిర్వహించిన "జనరేటివ్ ఏఐ ప్రాంప్ట్ ఇంజనీరింగ్" వర్క్‌షాప్ అత్యంత ఉత్సాహంగా ముగిసింది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతోందని, విద్యార్థులు కేవలం వినియోగదారులుగా కాకుండా సృష్టికర్తలుగా మారాలని పిలుపునిచ్చారు.

చాట్ జిపిటి వంటి టూల్స్‌ను కేవలం ప్రశ్నలు అడగడానికే కాకుండా, సరైన 'ప్రాంప్ట్స్' ద్వారా సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుని కోడింగ్, కంటెంట్ క్రియేషన్ , డేటా అనాలిసిస్‌లో వేగాన్ని పెంచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మోడల్స్ నుండి ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టే 'ప్రాంప్ట్ ఇంజనీరింగ్' మెళకువలను నేర్చుకున్నారని తెలిపారు. శిక్షకురాలు బి తేజశ్రీ నేతృత్వంలో విద్యార్థులు స్వయంగా ఏఐ టూల్స్ ఉపయోగించి లైవ్ ప్రాజెక్ట్స్ రూపొందించారు. వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏఐ పరిజ్ఞానం లేని ఇంజనీర్లకు మనుగడ కష్టమని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు.ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ కోడింగ్ రాయడంలో ఏఐ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. ఏపిఎస్ఎస్‌డిసి స్పాక్ ఎం రమణారెడ్డి విద్యార్థులు ఈ నైపుణ్యాలతో గ్లోబల్ మార్కెట్‌లో అద్భుతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, భవిష్యత్ టెక్నాలజీపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్లోకోమా వ్యాధి పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 13)**

ఒంగోలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కంటి వైద్య విభాగంలో ప్రపంచ గ్లాకోమా వారోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్లాకోమా వ్యాధి గురించి రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిసిబి యూనిట్ సివిల్ సర్జన్ డాక్టర్ సుమయ్య ఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధు ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. గ్లాకోమా వల్ల కంటి నరాలు దెబ్బతిని చూపు శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా నియంత్రించవచ్చని వైద్యులు తెలిపారు. ప్రత్యేకంగా 40 సంవత్సరాలు పై బడిన వారు, మధుమేహం, రక్తపోటు ఉన్న వారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం పీజీ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. వారు గ్లాకోమా రోగులకు జాగ్రత్తలు, చికిత్స గురించి వివరించి అవగాహన కల్పించారు.

# గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 13)**




గ్యాస్ నిలువపై వస్తున్న వదంతలను ప్రజలు నమ్మొద్దని మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల మండలంలోని గ్యాస్ ఏజెన్సీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు హెచ్చరికలను జారీ చేశారు. ముఖ్యంగా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాన్ని వలన ఎమర్జెన్సీ దృష్ట్యా గ్యాస్ సప్లై లో ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకుండా వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందే విధంగా చూడాలని హాస్టల్లో అంగన్వాడీ సెంటర్లు కస్తూరిబా పాఠశాలలో హాస్పిటల్స్ వంటి ఎమర్జెన్సీ సర్వీసుల యందు గ్యాస్ సకాలంలో అందించాలని గ్యాస్ ఏజెన్సీలకు తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్యాస్ బుక్ చేసుకున్న 28 రోజులలో కచ్చితంగా గ్యాస్ ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని క్లోసింగ్ మరియు ఓపెనింగ్ స్టాక్ లను కచ్చితంగా మెయింటైన్ చేయాలని ఎప్పటికప్పుడు నిలవలను చెక్ చేసుకుంటూ సరిపడా గ్యాస్ ను నిల్వ ఉంచుకోవాలని వారికి సూచించారు. నేడు సేల్స్ డిటి భాష, మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్, మాచర్ల కమిషనర్ అరుణ్ బాబు గ్యాస్ గూడంలను తనిఖీ చేసి నిల్వలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని మండలంలో మల్లేశ్వరి గ్యాస్ ఏజెన్సీ ఫరీద్ గ్యాస్ ఏజెన్సీ ఫాతిమా గ్యాస్ ఏజెన్సీల యందు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు సమన్వయం పాటిస్తూ గ్యాస్ బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు. సర్వర్ బిజీ ల కారణంగా గ్యాస్ బుకింగ్ అవలేదని ప్రజలు కంగారు పడాల్సిన పనిలేదని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల ఫోన్లు లిఫ్ట్ చేయనప్పుడు కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా ఆయన తెలియజేశారు. గ్యాస్ ఏజెన్సీలు అవసరాన్ని అదునుగా తీసుకొని బ్లాక్ మార్కెట్లో గ్యాస్ను విక్రయించిన గ్యాస్ బరువులో ఎటువంటి తేడాలు దొర్లిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎప్పటికప్పుడు గ్యాస్ నిల్వలను తనిఖీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మీకు రెస్పాన్స్ టీమ్ కూడా ఏర్పాటు చేసి ఎక్కడైనా ఎమర్జెన్సీ ఏర్పడితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ (08647-252999)కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేల్స్ డిటి భాష కమిషనర్ అరుణ బాబు, తాసిల్దార్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com